క్లుప్తంగా

స్వరార్చన



మాదాపూర్: అన్నమయ్య స్వరార్చనలో భాగంగా శనివారం కళామ్యూజిక్ అకాడమి డాక్టర్ శశికళ వసంత కుమారి, కల్పన మీనాక్షి, నర్మద, శ్రావణి, మధురిమలు తమ కీర్తనలతో సందర్శకులను అలరించారు. నగవులు నిజమని, అంతరంగమెల, వెన్నచేతబట్టి తదితర అన్నమయ్య కీర్తనలను ఆలపించారు. వీరికి వాయిద్య సహకారాన్ని కీబోర్డు శాస్త్రీ , తబలా వెంకటేశ్ పట్వారీ అందించారు. అనంతరం కళాకారులను జ్ఞాపికలతో సత్కరించారు.

లియాఖత్ హుస్సేన్‌కు పీహెచ్‌డీ



రాయదుర్గం: మనూలో పరిశోధక విద్యార్థి లియాఖత్ హుస్సేన్‌కు శనివారం పీహెచ్‌డీ ప్రకటించారు. చరిత్ర విభాగం ప్రొఫెసర్ దాని షమోయిన్ పర్యవేక్షణలో లియాఖత్ పీహెచ్‌డీ పూర్తి చేశారు. 'చేంజ్ సెటిల్మెంట్ ప్యాటర్న్ ఆఫ్ హైదరాబాద్ సిటీ 1956–2014' అనే అంశంపై పీహెచ్‌డీ థీసిస్‌ను సమర్పించారు.

పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరించిన డాక్టర్ కె.లక్ష్మి తదితరులు

మాదాపూర్: మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్‌గ్యాలరీలో శనివారం ట్రిస్ట్ విత్ నేచర్ పుస్తకాన్ని ఆర్ట్‌గ్యాలరీ డైరెక్టర్ డాక్టర్ కె.లక్ష్మి , సిరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెయింటింగ్ డైరెక్టర్ యు.పి స్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం 96 పెయింటింగ్స్‌లో కూడిన పుస్తకమని తెలిపారు. కళాకారుడు రామకృష్ణ పేరి వేసిన చిత్రాలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు.

ప్రభల తీర్థం.. పల్లె ఆటలు



శేరిలింగంపల్లి: గచ్చిబౌలి డివిజన్‌లోని నల్లగండ్ల అపర్ణా సరోవర్‌లో ప్రభల తీర్థం వేడుకల్లో రెండవ రోజు శనివారం వైభవంగా పల్లె ఆటలు ఆడారు. కబడ్డీ, టైర్లతో ఆట, కాళ్ళు గోనెసంచిలో ఉంచి పరుగెత్తడం, తాడును లాగడం వంటి ఆటలతో సందడి చేశారు. అనంతరం సాంప్రదాయబద్ధంగా ప్రభలతీర్థం కార్యక్రమాన్ని కొనసాగించారు. ఆదివారంతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు. చిన్నారులు, యువత ఆసక్తిగా ఈ పోటీలను తిలకించారు.

మాస్టర్ అథ్లెట్లకు నగదు బహుమతులు



మాస్టర్ అథ్లెట్లకు నగదు అందజేస్తున్న కొండా విజయ్‌కుమార్ తదితరులు

మియాపూర్: ఇటీవల మెదక్ జిల్లాలో నిర్వహించిన మాస్టర్ అథ్లెటిక్స్‌లో పతకాలు సాధించిన రంగారెడ్డి జిల్లా మాస్టర్ అథ్లెట్‌లను రంగారెడ్డి జిల్లా మాస్టర్ అథ్లెటిక్ అధ్యక్షులు కొండా విజయ్‌కుమార్ అభినందించారు. చందానగర్ పీజేఆర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వారికి నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మాస్టర్ అథ్లెట్ చీఫ్ ప్యాట్రన్‌గా గౌండ్ల శ్రీనివాస్‌గౌడ్, వనగళ్ల రాంచందర్‌రెడ్డి, ధర్మపురి జ్ఞానేశ్వర్‌గౌడ్‌లను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సురేందర్, ట్రెజరర్ ధర్మపురి స్వాతి, శివానీ, కోచ్ డగ్లస్ పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

పటాన్‌చెరు: దేవాలయాల అభివృద్ధికి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు పట్టణ పరిధిలోని జెపి కాలనీలో గల ఉమామహేశ్వర దేవాలయం ఆవరణలో నూతనంగా నిర్వహిస్తున్న అదనపు గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే రూ.14 లక్షల రూపాయల విరాళం అందించారు. కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం పటాన్‌చెరు మండలం భానూరు గ్రామంలోని దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయం సప్తమ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.






పెటెక్స్ ఇండియా- 2023

మాదాపూర్‌లోని హైటెక్స్‌లో నిర్వహిస్తున్న పెటెక్స్ ఇండియా -2023 నగరవాసులను ఆకట్టుకుంటుంది. 50 రకాలు 500ల కుక్కలు, పిల్లులు, పక్షులు,700 రకాల చేపలను ఇక్కడ ప్రదర్శించారు. ఎగ్జిబిషన్ శనివారం సందర్శకులతో కిటకిటలాడింది. కాగా శునకాల గ్రూమింగ్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదేశాలలో వాటికి శిక్షణ ఇచ్చారు. న్యాయనిర్ణేతల సమక్షంలో పోటీలు నిర్వహించారు. జంతు ప్రేమికులకు కావాల్సిన సమాచారాన్ని స్టాల్స్ నిర్వాహకులు అందిస్తున్నారు. అలాగే వాటికి కావల్సిన ఆహారాన్ని స్టాల్స్‌లో ఉంచారు. ఈ ప్రదర్శన నేటితో ముగియనుందని నిర్వాహకులు తెలిపారు.

- మాదాపూర్

చాలా పెద్ద ప్రదర్శన



ప్రదర్శనకు కుటుంబంతో వచ్చాను. చాలా బాగుంది. ఇళ్లలో పక్షులు, కుక్కలను పెంచుకునేందుకు కావాల్సిన సమాచారాన్ని అందిస్తున్నారు. పిల్లలు చాలా సంతోషంగా గడిపారు. ఇది చాలా పెద్ద ప్రదర్శన.

-ధన్‌రాజ్, సందర్శకుడు






నేడు దుర్గం చెరువు రన్–2023

- ఉ.4 గంటల నుంచి 10 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు
- సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ నారాయణ నాయక్

గచ్చిబౌలి: దుర్గం చెరువు రన్–2023ను ఇనార్బిట్ మాల్ అథారిటీస్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 4 గంటల నుంచి 9 గంటల వరకు నిర్వహించనున్న నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ నారాయణ నాయక్ మాట్లాడుతూ హాఫ్ మారథాన్(21కె), 10కె, 5కె రన్‌లలో దాదాపు 4500 మంది పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. ఇనార్బిట్ మాల్ వద్ద ప్రారంభమయ్యే హాఫ్ మారథాన్ కేబుల్ బ్రిడ్జి, రోడ్ నంబర్ 45, తిరిగి కేబుల్ బ్రిడ్జి, ఐటీసీ కోహినూర్, టీ హబ్, స్కైవ్యూ, మై హోం భూజ, ఐకియా ఫ్లై ఓవర్, మీనాక్షి జంక్షన్, శిల్పా లేఅవుట్, తిరిగి ఐకియా ఫ్లై ఓవర్, మైండ్ స్పేస్ వద్ద ముగుస్తుందని ఆయన తెలిపారు. 10 కె రన్ ఇనార్బిట్ మాల్ వద్ద ప్రారంభమవుతుందని కేబుల్‌బ్రిడ్జి, రోడ్ నంబర్ 45, తిరిగి కేబుల్ బ్రిడ్జి, ఐటీసీ కోహినూర్, టీ హబ్ సీ గేట్ వద్ద కుడి వైపు తిరిగి ఐటీసీ కోహినూర్ నుంచి మైండ్ స్పేస్‌లో ముగుస్తుందన్నారు. 5కె రన్ ఇనార్బిట్ మాల్, కేబుల్ బ్రిడ్జి, రోడ్ నెంబర్ 45, ఐటీసీ కోహినూర్, మై హోం అబ్రా నుంచి మైండ్ స్పేస్ లోపల ముగుస్తుందన్నారు. మాదాపూర్, రాయదుర్గం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని జాయింట్ సీపీ తెలిపారు.

ట్రాఫిక్ మళ్లింపు

కావూరీహిల్స్, సీఓడి జంక్షన్ నుంచి దుర్గం చెరువు మీదుగా బయోడైవర్సిటీ వైపు వచ్చే వాహనాలు మాదాపూర్ పీఎస్, సైబర్ టవర్ జంక్షన్ నుంచి ఎడమ వైపు, లెమన్ ట్రీ జంక్షన్ మీదుగా ఎన్‌సీబీ జంక్షన్‌కు వెళ్లాలి.

- రోడ్ నెంబర్ 45 నుంచి కేబుల్ బ్రిడ్జికి వైపు వచ్చే వాహనాలు రోడ్ నంబర్ 45 నుంచి మాదాపూర్ పీఎస్, సీఓడీ జంక్షన్, సైబర్ టవర్స్, ఐకియా అండర్ పాస్ నుంచి బయోడైవర్సిటీ జంక్షన్‌కు వెళ్లవచ్చు.
- బయోడైవర్సిటీ నుంచి ఐకియా రోటరీ ద్వారా ఏఐజీ ఆస్పత్రికి వచ్చే ట్రాఫిక్‌ను సైబర్ టవర్స్ వద్ద ఎడమ వైపు తిరిగి హైటెక్స్ మెటల్ చార్మినార్ , కొత్తగూడ, రోలింగ్‌హిల్స్, ఏఐజీ ఆస్పత్రికి మళ్లించబడుతుంది.
- గచ్చిబౌలి జంక్షన్ నుంచి శిల్ప ఫ్లైఓవర్ నుంచి వచ్చే వాహనాలు బయోడైవర్సిటీ జంక్షన్, మైండ్‌స్పేస్ అండర్ పాస్ నుంచి వెళ్లాల్సి ఉంటుంది.రోలింగ్‌హిల్స్ నుంచి కియా ఫ్లైఓవర్ మీదుగా జూబ్లీహిల్స్ వెళ్లే వాహనాలు ఐకియా రోటరీ వద్ద లెఫ్ట్ టర్న్ తీసుకొని సైబర్ టవర్ జంక్షన్ నుంచి వెళ్లవచ్చు.
- ఐటీసీ కోహినూర్ పక్కన ఉన్న రోడ్డు, ఐఓసీఎల్ రోడ్, హై హోం అబ్రా లేన్, హై హోమ్ భూజ లేన్, టీ హబ్ ఎదురుగా ఉన్న ఓరియన్‌విల్లా రోడ్‌ను మూసి వేస్తారు.

ఆ మార్గాల్లో భారీ వాహనాలు నిషేధం

ఆదివారం ఉదయం 4 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు పలు మార్గాల్లో లారీలు, ట్రక్కులు, వాటర్ ట్యాంకర్లు, టీసీఎంలు, ఆర్ఎంసీల రాకపోకలపై నిషేధం విధించినట్లు జాయింట్ సీపీ తెలిపారు. కావూరి జంక్షన్‌నుంచి కొత్తగూడ జంక్షన్ వరకు, సైబర్ టవర్ జంక్షన్ నుంచి బయోడైవర్సిటీ జంక్షన్, సీఓడీ జంక్షన్ నుంచి ఇనార్బిట్ మాల్, ఐకియా ఫ్లై ఓవర్, ఏఐజీ హాస్పిటల్ వరకు భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు.

సూత్ర ఫ్యాషన్ ఎగ్జిబిషన్ ప్రారంభం



ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన నటి నిత్యాశెట్టి, జ్ఞానేశ్వరి, మోడల్స్

మాదాపూర్: మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో సూత్ర ఫ్యాషన్ ఎగ్జిబిషన్‌ను శనివారం నటి నిత్యాశెట్టి, జ్ఞానేశ్వరిలు మోడల్స్‌తో కలిసి ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా ప్రముఖ డిజైనర్లు రూపొందించిన వివాహది ఆభరణాలు, యాక్సనరీస్, పాదరక్షలు, డిజైనర్ దుస్తులు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు ఉమేష్, మౌనికలు తెలిపారు. ఈనెల 30వ తేదీ వరకు ఈ ప్రదర్శన అందుబాటులో ఉంటుందన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

మియాపూర్: చందానగర్ డివిజన్ పరిధిలోని వెంకటాద్రినగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పనుల్లో నాణ్యత పాటించాలని, త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి, నరేందర్,రవిచంద్రారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎడ్యుకేషన్ కిట్స్ అందజేత

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు మండల పరిధిలోని ఐనోల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పార్కర్ హనీ ఫిన్ ఇండియా సహకారంతో మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ కంప్యూటర్, ప్రింటర్, షటిల్, క్యారం బోర్డ్ , లంచ్ ప్లేట్స్ తదితరాలను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం వేణుగోపాల్ మాట్లాడుతూ... మెడ్వాన్ డైరెక్టర్ హెచ్ మధుసూదన్ రెడ్డి సేవలు అభినందనీయం అని అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మానికరెడ్డి , చెల్డ్ లైన్ కోఆర్డినేటర్ ముజీబ్, కోఆర్డినేటర్ స్వప్న, డ్వాన్ కోఆర్డినేటర్ హఫీజ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దశలవారీగా చెరువులు, కుంటల సుందరీకరణ



శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి తదితరులు

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ
- రూ.3.46 కోట్లతో మూడు చెరువుల సుందరీకరణ పనులు ప్రారంభం

రాయదుర్గం/మాదాపూర్: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో దశలవారీగా చెరువులు, కుంటలన్నింటినీ సుందరీకరిస్తామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. గచ్చిబౌలి డివిజన్‌లో రూ.2.78 కోట్లతో ఎన్టీఆర్‌నగర్‌లోని కోమటికుంట, ప్రశాంత్ హిల్స్ కాలనీలోని కుమ్మరికుంటను, మాదాపూర్ డివిజన్‌లో రూ.68 లక్షలతో మొండికుంట సుందరీకరణ పనులకు కార్పొరేటర్లు గంగాధర్‌రెడ్డి, జగదీశ్వర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ సాయిబాబాతో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులు, కుంటల పరిసరాలను అందంగా సుందరీకరించి స్థానికులంతా సేద తీరే ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు తగిన ప్రణాళికతో ముందుకుసాగుతున్నామన్నారు. చెరువుకట్టల పటిష్టం, పునరుద్ధరించడం, చెరువు, కుంటలు కబ్జాల బారిన పడకుండా ఫెన్సింగ్ పనులను చేపట్టడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డీఈ నళిని, ఏఈ నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు గణేష్, రాజునాయక్, రాజు యాదవ్, సత్యనారాయణ, శ్రీను పటేల్, స్థానికులు పాల్గొన్నారు.

ఖాజానగర్‌లో కార్పొరేటర్ పర్యటన

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఖాజానగర్‌లో సీసీ రోడ్డు వేయనున్న ప్రాంతాన్ని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, ఏఈ శ్రావణితో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ పనులు పెండింగ్‌లో ఉన్నాయని ,పూర్తి కాగానే సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడతామన్నారు. కుక్కల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా వెటర్నరీ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ మైనార్టీ అధ్యక్షుడు ఎండి. ఖైసర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు వెంకట్ నాయక్, షౌకత్‌అలీ మున్నా, పోశెట్టి గౌడ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సమ్మద్, ఖాజా, సాయిగౌడ్, గౌస్, మహ్మద్ అలీ, ఎండి ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లిష్ అసోసియేషన్ ఫెలోగా ప్రొ. ప్రమోద్ కే నాయర్



రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రమోద్ కే నాయర్ ఇంగ్లిష్ అసోసియేషన్ ఫెలోగా ఎన్నికయ్యారు.ఈ మేరకు వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ బీజేరావు ఆయనను అభినందించారు. ఇంగ్లిష్ విభాగంలో అత్యుత్తమ సేవలు, విజయాలకు ఈ గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ నాయర్ ఇంగ్లిష్ విభాగంలో వల్నరబిలిటీ స్టడీస్‌లో యునెస్కో చైర్, స్టాన్‌ఫోర్డ్ అధ్యయనంలో గ్లోబల్ టాప్–200 ర్యాంక్ పొందిన భారతీయ విశ్వవిద్యాలయంలోని ఏకైక సాహిత్య అధ్యయన విద్యావేత్తగా గుర్తింపు పొందడం విశేషం.



కూచిపూడి నృత్యప్రదర్శన

మాదాపూర్: శిల్పారామంలో నిర్వహిస్తున్న వారాంతపు కార్యక్రమాలలో భాగంగా శనివారం ప్రవల్లిక వల్లి శిష్యబృందం కూచిపూడి నృత్యప్రదర్శన అలరించింది. ఇందులో జయమ జయము, జతిస్వరం, కృష్ణలీలలు, దశావతారాలు తదితర అంశాలను ప్రదర్శించారు. కళాకారులు యుక్త, మహతి, సహస్ర, హాసిని, కృతిక తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేయాలి



చందానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న మహిళా మోర్చా సభ్యులు

మియాపూర్ : గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయాలని మహిళా మోర్చా సభ్యులు డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం చందానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా ఎన్నుకోబడిన గవర్నర్‌ను అవమానించడమే కాకుండా బూతులు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో బీజేపీ నాయకురాలు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి, వరలక్ష్మి, రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి మేరీ, ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మీ, పాండే, రంగారెడ్డి జిల్లా ట్రెజరర్ కాకర్ల అరుణ, చందానగర్ డివిజన్ మహిళా మోర్చ అధ్యక్షురాలు శోభ, కార్యదర్శి లలిత, శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రజిని, కవిత, రమణ కుమారి పాల్గొన్నారు.

నియామకం

మున్నూరు కాపు సంఘం శేరిలింగంపల్లి ఇన్‌చార్జిగా పద్మ

ఆల్విన్‌కాలనీ: మున్నూరు కాపు సంఘం శేరిలింగంపల్లి ఇన్‌చార్జిగా కూకట్‌పల్లి డివిజన్‌కు చెందిన కమటం పద్మ శనివారం నియామకమయ్యారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి పాటుపడతానన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా సహకారం అభివృద్ధి శాఖ చైర్‌పర్సన్ ఆకుల లలిత, సంఘం అధ్యక్షుడు కొండదేవయ్య, గ్రేటర్ అధ్యక్షుడు మహేందర్, రాష్ట్ర కన్వీనర్ బండి పద్మలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

కన్విక్షన్ల శాతాన్ని పెంచాలి

సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర సూచన



ప్రశంసపత్రాన్ని అందజేస్తున్న సీపీ స్టీఫెన్ రవీంద్ర

రాయదుర్గం: కన్విక్షన్ల శాతాన్ని పెంచాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర సూచించారు. గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అడిషనల్ పీపీలు, అసిస్టెంట్ పీపీలు, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లు, సిబ్బందితో శనివారం ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పీపీలకు ప్రశంసాపత్రాలు, ఉత్తమ పనితీరు కనబర్చిన లైజనింగ్ ఆఫీసర్లు, సీడీఓలకు రివార్డులను అందించారు. అనంతరం జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ సైబరాబాద్‌లో ఎక్కువగా కేసులు రిజిస్టర్ అవుతున్నాయన్నారు. సైబర్ క్రైమ్స్‌కు సంబంధించి అద్భుతమైన పురోగతి జరుగుతోందన్నారు. సెన్సేషనల్ కేసులను గుర్తించి నిబద్ధతతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో సైబరాబాద్ డీసీపీలు సింగన్వార్ కల్మేశ్వర్, డిప్యూటీ డైరెక్టర్ ప్రాసిక్యూషన్ కస్తూరిబాయి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జాయింట్ డైరెక్టర్ రంగారెడ్డి జిల్లా సి రాము, డీసీపీ కవిత, సంగారెడ్డి జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, శిల్పవల్లి, జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ గ్రౌండ్ ప్రారంభం

సైబరాబాద్ కమిషనరేట్ ప్రాంగణంలోని పరేడ్‌గ్రౌండ్‌లో నూతనంగా నిర్మించిన ఫుట్‌బాల్ గ్రౌండ్‌ను సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర శనివారం సాయంత్రం ప్రారంభించారు. అనంతరం మొట్టమొదటి మ్యాచ్‌ను సీవీఆర్ హెడ్‌క్వార్టర్స్, లా అండ్ ఆర్డర్ సిబ్బంది మధ్య నిర్వహించారు. మ్యాచ్‌లో విన్నర్‌గా సైబరాబాద్ హెడ్ క్వార్టర్స్ టీమ్, రన్నరప్‌గా సైబరాబాద్ లా అండ్ ఆర్డర్ నిలిచింది. విజేత జట్లకు సీపీ ట్రోఫీలు, బహుమతులను అందించారు.

పుంజుకున్న ఈగల్ హంటర్స్

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్ రసవత్తరంగా సాగుతోంది. గ్రూప్ స్టేజ్‌లో ఆధిక్యం కోసం అన్ని జట్లూ పోటీపడుతున్నాయి. తాజాగా మూడో సీజన్ సెకండ్ లీగ్ పోటీల్లో అండర్ డాగ్స్ సెంట్రో ఈగల్ హంటర్స్ ఆకట్టుకుంది. ఆ జట్టు 113 పాయింట్లతో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. ఈగల్ హంటర్స్ తరఫున కేవీఎస్ ఎన్ రెడ్డి, సురేష్ రాణించారు. అలాగే సామా ఏంజెల్స్ టీమ్ తరఫున నేహా అహ్లూవాలియా, మధుకర్ టాప్ స్కోరర్‌గా నిలిచారు. సీజన్‌లో ప్రస్తుతం అగ్రెల్స్ డర్టీ డజన్ టీమ్ 490 పాయింట్లతో ఆధిక్యంలో కొనసాగుతోంది.





సాక్షి

మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.

9912225455
9912225462